మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### ఎంపి రఘునందన్‌రావు, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** శుక్రవారం 58వ గ్రంథాలయాల వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునాథరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ రూ. 5 లక్షల విలువగల పుస్తకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, దీనికి ప్రణాళిక చేయాలని గ్రంథాలయ కార్యదర్శికి సూచించారు. మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సుహాసినిరెడ్డి మాట్లాడుతూ..పుస్తకాలు, నూతన విషయాలు, వివిధ సమాచార వనరులు, ప్రయోగనలపై అవగాహన పెంచడానికి గ్రంథాలయాలు కీలక మాధ్యమంగా నిలుస్తున్నాయన్నారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌గా పనిచే స్థాయనీ, అన్ని వయస్సుల వారికి పుస్తకాలు, పత్రికలు, నిఘంటువులు, ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో రెండు టెండర్లు ఖరారు

### రూ. 9 లక్షల 95 వేల ఆదాయం.. మిగతావి వాయిదా...

**పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త :** ఏడుపాయల మహా జాతరను పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన టెండర్లలో రెండు మాత్రమే ఖరారు అయ్యాయి. మిగతావి వాయిదాపడినట్లుట్లు ఇఓ చంద్ర శేఖర్ తెలిపారు. మాఘ అమావాస్య, శివరాత్రి జాతర ఆ తర్వాత కాలం కోసం నిర్వహించిన 9 టెండర్లలో రెండు ఖరారయ్యాయి. ఇందులో తలనీలాలు రూ.8.80 లక్షలు, పాదరక్షల స్టాండ్ రూ.1.15 లక్షలకు ఖరారయ్యాయి. మిగతా కొబ్బరి కాయలు, ఒడిబియ్యం, పూజాసామాగ్రి, కొబ్బరి ముక్కలు, ఎక్జిబిషన్ ఏర్పాటు, దేవ స్థానం వద్ద ఫోటోలు తీయుట, టెంట్ హౌజ్ నిర్వహించుట కోసం నిర్వహించిన టెండర్లు అనుకూల పాట రాక పోవడంతో వాటిని, వాయిదా వేసినట్లు ఇఓ చంద్రశేఖర్ తెలిపారు.ఈ సంధర్భంగా కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కుపై టెండర్లు నిర్వహించడం వల్ల స్థానికులు ఇఓతో వాగ్వాదానికి దిగారు. ఈ హక్కునాగ్సాన్పల్లి పని బాటల వారికి వస్తుందని బహిరంగ టెండర్ నిర్వహించ వద్దని డిమాండ్ చేశారు.



రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**రామాయంపేట, నవంబరు 14, ప్రభాతవార్త :** జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా సాగుతున్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ శుక్రవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు వేగవంతంగా చేపట్టాలని సేకరించిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 67 రైస్ మిల్లులకు ధాన్యం తరలిస్తున్నామని, మరో కొన్ని రోజుల్లో 20 రైస్ మిల్లులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 95 వేల మెట్లు టన్నుల ధాన్యం సేకరించామని, గతంలో 2 లక్షల 91 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించామని, ఈ సంవత్సరం అంతకన్నా ఎక్కువగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రభుత్వాన్నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎసిబి దాడులు





జహీరాబాద్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** పట్టణశివారులోని హుగ్గెల్లి చౌరస్తా వద్ద ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సంగారెడ్డి ఏసీబీ డిఎస్‌పి సుదర్శన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కార్యాలయంలో ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించి రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారి నుంచి పలు వివరాలు సేకరించారు. దాడుల సందర్భంగా కార్యాలయం నుంచి ఎవరిని బయటకు వెళ్లకుండా, డాక్యుమెంట్ రైటర్లతో పాటు కార్యాలయ సిబ్బందిని లోపలనేఉంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో కొనసాగుతున్న అవకతవకల గురించి ఫిర్యాదులు అందడంతోనే ఏసిబి అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఏసిబి అధికారులు దాడులకు దిగినట్లు గ్రహించిన కార్యాలయ ఆవరణలోని డాక్యుమెంట్ రైటర్లు అప్పటికి అప్పుడు తమ దుకాణాలకు తాళాలు వేసుకుని తమ కాళ్లకు బుద్దిచెప్పారు. ఏసిబి దాడుల గురించి మరిన్న వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటి బాలలే రేపటి పౌరులు : జూనియర్ సివిల్ జడ్జి





మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రేవతి

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త :** నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలు సురక్షితంగా పెరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని హుస్నాబాద్ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జ్ రేవతి అన్నారు. శుక్రవారం మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లలపై జరుగుతున్న నేరాలలో దగ్గరివాళ్లే కారణం అవుతున్నారని తెలిపారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ వాడకం నేరాలు పెరగడానికి కారణం అవుతుందని, మొబైల్ ఫోన్ సక్రమంగా వినియోగించాలన్నారు. యవ్వన దశలో పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## రికార్డులను పరిశీలించిన అదనపు ఎస్పీ

**చిలిపిచెడ్, నవంబరు 14 ప్రభాతవార్త :** మెదక్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ మహేందర్ చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్‌కు విచ్చేసి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది నుండి సమస్యలు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారానికి సూచనలు అందించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో చట్టంశాంతి భద్రతలు భంగం కలగకుండా, సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. గ్రామాలలో స్థాపించిన సీసీ కెమెరాలు నేర నియంత్రణలో కీలకమని, అవి సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎస్‌హెచ్‌ఓలకు ఉందని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, పోలీసింగ్‌ను మరింత పారదర్శకంగా మార్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సింలు, ఏఎస్ఐ జైపాల్‌రెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.





మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

## విద్యార్థులు కడుపునిండా తింటేనే దృఢంగా ఉంటారు

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి(నారాయణరావుపేట):** నారాయణరావుపేటమండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని గుర్రాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. కూర నాణ్యత మెరుగుపరచాలని రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు తయారు చేయాలని మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు కడుపునిండా తినాలని శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక ఆరోగ్యంగాఉండి చదువుకోవడానికి వీలుంటుందన్నారు.

**ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయొద్దు...**

మండలపరిధిలోని జక్కాపూర్‌లోని ఐకెపి సెంటర్ లో ధాన్యం కొనుగోలును పరిశీలించారు. తేమశాతం తనిఖీ చేశారు. తేమ శాతం రాగానే వెంటనే గన్నీ బ్యాగులలో నింపి లారీలలో లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని కొనుగోళ్లలో జాప్యంకాకుండా చూసుకోవాలన్నారు.



ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**ఆసుపత్రి తనిఖీ**

నారాయణరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి డ్రై డేకు వెళ్లారని ఇతర సిబ్బంది సునీత,సుధారాణి ఫీల్డ్‌కి వెళ్లినట్లుగా సిబ్బంది తెలపగా ఆరా తీయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.ఏదో మొక్కుబడిగా ఓపి రిజిస్టర్ రాస్తూ ఫీల్డ్‌మీటింగ్స్ పేరుతో విధులు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్‌ఓను ఫోన్ ద్వారా హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేయాలన్నారు. ఆసుపత్రి పనితీరును పర్యవేక్షణ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

## షాపింగ్ కాంప్లెక్స్‌లో గురుకుల పాఠశాల కొనసాగడం దారుణం

### తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత ఆరోపణ

**కౌడిపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కౌడిపల్లిలో ఒక దుకాణాల సముదాయం(షాపింగ్ కాంప్లెక్స్)లో గిరిజన గురుకుల పాఠశాల కొనసాగడం దారుణమని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ జాగృతి జనం బాటలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లిలో 765డి జాతీయ రహదారి పక్కనగల గిరిజన గురుకుల పాఠశాలను కవిత సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మెదక్ వెళుతుండగా కౌడిపల్లిలో జాతీయ రహదారి పక్కన గల షాపింగ్ మాల్‌లో విద్యార్థులను చూసి ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా ఇదే షాపింగ్ కాంప్లెక్స్‌లో గిరిజన గురుకుల పాఠశాలను నడిపించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఒక స్కూల్ అనే అనుభూతి, భావన, రక్షణ లేని గురుకులంగా కొనసాగడం చాలా దారుణమైనదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటి బిఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న నేడు ప్రభుత్వ పాలనలో కొనసాగుతున్న సీనియర్ నాయకుడు నెలకు రూ. 1.06 లక్ష అద్దె తీసుకుంటూ ఐదు సంవత్సరాలుగా గురుకులం కొనసాగించడం తనకు చాల బాధ కలిగించినట్లు ఆమె చెప్పారు. గురుకులంలో 5-12 సంవత్సరాల వయస్సుగల గిరిజన బాలురు విద్యాభ్యాసం చేయడం, ఎదురుగా ప్రమాదభరితమైన 765డి జాతీయ రహదారి ఉండటం విద్యార్థుల దరిదాపులోనే ప్రాణహాని పొంచి ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అస్తవ్యస్తమైన మరుగుదొడ్ల నిర్మాణం, తీవ్ర చలిని తట్టుకుంటూ షట్టర్లలో విద్యార్థులు నిద్రించడం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి రాలేదా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్ని వసతులు కలిగిన పక్క భవనంలోకి కాని అద్దె భవ నంలోకి గిరిజన గురుకుల పాఠశాలను మార్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓపికను అభినందిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. గురుకులంలో విద్యార్థులకు రుచికర మైన పౌష్టికాహారం అందించడంపట్ల తాను సంతృప్తిని వ్యక్తం చేస్తున్నాని ఆమె అన్నారు, కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ ఫణికుమార్, తెలంగాణ జాగృతి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కవిత





ర్యాలీలో పాల్గొన్న ఎంపి, కలెక్టర్

## యువతరంతోనే నవ సమాజ నిర్మాణం

### మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు

**మెదక్‌టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను నిర్వహించడం జరిగింది. భారత్ మాతాకి జై అంటూ పట్టణ పురవీధులు మార్మోగాయి. ర్యాలీ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై రాందాస్ చౌరస్తాలో ముగిసింది.విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా విద్యార్థులతో దేశములో జాతీయ సమైక్యతను పెంపొందించడంలో భాగస్వాములము అవుతామని ఏకతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం తర్వాత 565 సంస్థానాలను భారత సమైక్యలో విలీనం చేసిన సమైక్యతవాది, మానవతావాది అని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా యువజన క్రీడలు నిర్వహణ అధికార రంజిత్ రెడ్డి, డిఐఎస్ఓ రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలి : ఎంఇవో

**కొండపాక, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి టెబుల్ టెన్నిస్ పోటీలకు కుకునూరుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం, ఎంఈఓ బి. సత్తయ్య తెలిపారు. ఇటీవల మెదక్‌లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా 69వ ఎస్‌జిఎఫ్ టేబుల్ టెన్నిస్ అండర్ 17, 14 బాల బాలికల క్రీడకారుల ఎంపికలో కుకునూరుపల్లి విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి అండర్ 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో గౌతమ్ కుమార్, ద్వితీయ స్థానంలో భరద్వాజ్, తృతీయ స్థానంలో జిషన్ అలీ ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున ఆటల్లో పాల్గొంటారని, అదే విధంగా అండర్ 14 బాలికల విభాగంలో ఉన్నత ప్రతిభ కనబరిచి భానుప్రియ రెండవ స్థానంలో నిలిచినట్లు వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా మెద్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడల్లో మంచి నైపుణ్య శిక్షణను అందించిన వ్యాయమ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్‌కుమార్‌ను ఎంఈఓ సత్తయ్య అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి చేరుకోవాలని ఎంఈఓ, పిడి రాజ్ కుమార్ అకాంక్షించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కుకునూరుపల్లి విద్యార్థులు

## క్విజ్ పోటీలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుతాయి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**నారాయణఖేడ్, నవంబరు 14 ప్రభాతవార్త**

జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు నిర్వహించిన క్విజ్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. నారాయణఖేడ్ డివిజన్‌లో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎస్‌డిఎమ్ ఆధ్వర్యంలో, విరూపాక్ష ఆర్గనైజేషన్ సంస్థ సిఎస్ఆర్ నిధులు, హైదరాబాద్ ఆధారిత టోకెన్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ కారక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని మొత్తం 49 ప్రభుత్వ పాఠశాలల్లో మొదట స్కూల్ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులను ఒక్కో స్కూల్ టీమ్‌గా ఎంపిక చేశారు. అనంతరం మండలస్థాయి పోటీలు జరగగా, విజేతలైన ఏడు మండలాల టీములు, జుకల్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో జరిగిన డివిజనల్ లెవెల్ క్విజ్ ఫైనల్స్‌లో పాల్గొన్నారు. మొత్తం 7 టీములు పాల్గొన్న ఈ తుదిపోరు నాలుగు మెయిన్స్ రౌండ్లు, ఒక బజార్ రౌండ్‌తో ఉత్కంఠభరితంగా సాగింది. విద్యార్థులు చురుకుతనం, తెలివితేటలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతోపాటు, విజ్ఞానం-వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి అన్నారు. నారాయణఖేడ్ డివిజన్ ఈ కార్యక్రమంతో రాష్ట్రంలో విద్యా రంగానికి ఆదర్శంగా నిలిచిందని అని పేర్కొన్నారు. డివిజన్‌లో ఇంత పెద్దస్థాయిలో నిర్వహించిన ఈ విద్యా కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపిందన్నారు. విద్యార్థులు రోజూ చదివే అంశాలను క్విజ్‌రూపంలో ప్రశ్నించడం ద్వారా విద్యార్థులకు విషయ సంగ్రహణ శక్తి, మేధా శక్తి పెరుగుతుందన్నారు. దీంతో విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణిస్తారన్నారు. ప్రతిరోజు విద్యార్థులు తప్పనిసరిగా 15 నిమిషాల నుండి అరగంట సేపు దినపత్రికలు చదవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో ఉదయం ప్రార్థన సమయంలో దినపత్రికలలోని ముఖ్యాంశాలు చదివి వినిపిస్తున్నారని ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. ఈ పద్ధతిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య



నిలిచి ప్రాజెక్టు పనులు తెలుసుకుంటున్న కవిత

## కాళేశ్వరం నీళ్లు రాలే... ఘనపురం ఎత్తు పెరగలే...

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త :** కాళేశ్వరం నీళ్లు వస్తాయనుకుంటే రాలే.. కనీసం ఘనపురం ఆనకట్ట ఎత్తు పెరుగలేదని. తక్షణ చర్యలుచేపట్టి రూ.30 కోట్లు విడుదల చేసి వనులు ప్రారంభించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం జాగృతి జనంబాటలో భాగంగా ఆమె ఘనపురం ప్రాజెక్టును ఏడుపాయల దుర్గమ్మ దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం నవాబు కాలంలో నిర్మించిన ఘనపురం ప్రాజెక్టు మట్టి పూడికతో గురయిందని చెప్పారు. కాళేశ్వరం నీళ్లు సింగూరు ద్వారా ఘనపురం ప్రాజెక్టుకు వస్తాయనుకుంటే రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఏడేళ్ల కింద ఘనపురం ప్రాజెక్టు ఎత్తు పెంపు కోసం రూ.48 కోట్లు మంజూరు చేసిందన్నారు. అయితే భూసేకరణ కోసం ఇంకా నిధులు అవసరమని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం మరో రూ.30 కోట్లు మంజూరుచేసి,ఆనకట్ట ఎత్తు పెంపు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గుడి మునుగొడు అంటే, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని అన్నారు. ఎత్తు పెంచితే మెదక్, నర్సాపూర్ నియోజక వర్గాల్లో రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మొదట ఆమె వనదుర్గమ్మను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

**సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు...**

**మెదక్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** పట్టణంలో శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించారు. పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో శివాజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం సీఎస్ఐ చర్చిని సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా ప్రతీ జిల్లాలో పర్యటిస్తూ వస్తున్నామని అందులో భాగంగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో రెండు రోజులు ఉండి జిల్లాలోని సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మెతుకు జిల్లాలో మెతుకు లేనప్పుడు అన్నం పెట్టిన పుణ్యస్థలం, ఆసియాలోనే అతిపెద్దదైన చర్చికి ప్రభుత్వం అనేక హామీలిచ్చింది కానీ అందులో ఒక్కరూపాయి నిధులు కూడా మంజూరు కాలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. మెదక్ జిల్లా అంటే ఉద్యమాల ఖిల్లా అని, కానీ ఇక్కడి ప్రజల పరిస్థితే దారుణంగా ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు వెన్నుదన్నుగా సహకార సంఘాలు

### -జిల్లా సహకార అధికారి వరలక్ష్మి





మాట్లాడుతున్న డిసివో వరలక్ష్మి

**ములుగు, నవంబరు 14 (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా సహకార అధికారి వరలక్ష్మి, రాష్ట్ర సహకార యూనియన్ ఎండి అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం ములుగులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని సహకార జెండాను ఆవిష్కరించి సహకార గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణంలో సహకార సంస్థల ప్రాముఖ్యత గురించి వివరించారు. సాంకేతికతను జోడించి పారదర్శకతతో బాధ్యతాయుతంగా సహకార సంఘాలు పనిచేస్తూ ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తూ, ఆత్మ నిర్భర్ భారత్ సాధకాలుగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జాయింట్ రిజిస్ట్రార్లు సంగీత, పరిమళ, శ్రీవల్లి, సురేఖ, జిల్లా సహకార ఆడిట్ అధికారి నాగేశ్వరరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శ్రీనివాస్‌రెడ్డి, రఘోత్తమ్ రెడ్డి, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, పిఎసిఎస్ సీఈవో రమేష్‌బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే ఊరుకోం

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త :** సిపిఐ పార్టీలో ఉంటూ పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగించాలని చూస్తే వారు ఎంతటి వారైనా ఊరుకోమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. శుక్రవారం విడుదలచేసిన ప్రకటనలో హుస్నాబాద్‌కు చెందిన పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజ్‌కుమార్ పార్టీ నిబంధనలకు విరుద్దంగా, క్రమశిక్షణకు వ్యతిరేకంగా పని చేస్తూ పార్టీ ప్రతిష్టకకు భంగం కలిగిస్తున్నాడని, నాయకత్వం పలుమార్లు మందలించినా తన తీరును మార్చుకోకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇచ్చామని, అతని నుండి ఎలాంటి సమాదానం రాని కారణంగా తనను పార్టీ నుండి బహిష్కరించినట్లు వివరించారు. ఇప్పటి నుండి రాజ్‌కుమార్‌కు సిపిఐ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పెర్కొన్నారు.

## టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

### ఎంపి రఘునందన్‌రావుకు పిఆర్‌టియుటిఎస్ నేతల వినతి

**మెదక్ టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపునకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని పిఆర్‌టియుటిఎస్ మెదక్‌జిల్లా శాఖ పక్షాన శుక్రవారం మెదక్‌లోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధక్ష్య, ప్రధాన కార్యదర్శులు మేడి సతీష్‌రావు, సామ్యానాయక్, గౌరవాధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, జిల్లా మాజీ ప్రధాన కార్య దర్శి గజవాడ మహేష్, పత్రికా సంపాదక వర్గ మాజీ సభ్యులు వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆశయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు..

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన రామునాయుడు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణ సిఐగా రామునాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీసుస్టేషన్‌కు చేరుకున్న సిఐ రామునాయుడుకు పోలీసు అధికారులు, సిబ్బంది సాదరంగా స్వాగతంపలికారు. శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు విధులు నిర్వహిస్తానని, ప్రజలు తమవంతు సహకారం అందజేయాలని రామునాయుడు సూచించారు.

## టేక్మాల్ మండల ఎస్‌టియుటిఎస్ శాఖ నూతన కార్యవర్గం

**టేక్మాల్, నవంబరు 14 ప్రభాతవార్త:**
టేక్మాల్ మండల ఎస్‌టియుటిఎస్ శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకోకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు నర్సింలు, ప్రధానకార్యదర్శిగా శ్రీధర్, ఆర్థిక సభ్యులుగా మురళి, అనిల్ గౌడ్, వినోద్‌కుమార్, సాయిరాం అమూల్య, సౌజ, హర్ష, ఫాతిమా, కార్యదర్శులుగా ప్రవీణ్, శ్రీకాంత్, సృజన్, శ్రీశైలం, అలేఖ్య, జిల్లా కౌన్సిలర్‌గా శంకర్, సిద్ధార్థశంకర్‌సాయిరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి అబ్జర్వర్గా బి.ఎల్లం (పాపన్నపేట ఎస్‌టియు అధ్యక్షుడు), ఎలక్షన్ ఆఫీసర్గా దుర్గరాములు(ఎస్‌టియు మెదక్‌జిల్లా ఆర్థికకార్యదర్శి) పాల్గొని సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్ఐ యం కాశీనాథ్**

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:**
ఈ నెల 15న జహీరాబాద్ పట్టణంలోని కోర్టు ఆవరణలోజరుగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు, ఫిర్యాదుదారులు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఎస్ఐ యం.కాశీనాథ్ సూచించారు. చిన్నచిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగాడుతూ సమయాన్ని, డబ్బును వృథాచేసుకోకుండా మానసికంగా ఆరోగ్యపరంగా అవస్థలు పడకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

## రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనం జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్**



ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్, నవంబరు 14, ప్రభాతవార్త:**
సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమపథకాలకు నిదర్శనంగా జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం నిలుస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొనగారి రాజుతో కలిసి పట్టణంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కులం, మతం పేరిట రాజకీయాలు చేసిన బిజెపికి తగిన బుద్ధిచెప్పినట్లు స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని, తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నక్క రాములుగౌడ్, సుఖేందర్‌రెడ్డి, శివారెడ్డి, గాడిపల్లి శ్రీను, జహీర్, శివులు, లక్ష్మారెడ్డి, అజ్గర్, జూపల్లి లక్ష్మణ్, బాలాగౌడ్, అరుణ్, కొడకండ్ల బాలు, అజీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి

**-నివాళులు అర్పించిన కార్పొరేటర్ పుష్పనగేష్**

**రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం మెయిన్ రోడ్డు వద్ద ఉన్న నెహ్రూ విగ్రహానికి నెహ్రూ జయంతిని పురస్కరించుకుని కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ పూలమాలలువేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మావిన్ గౌడ్, నవీన్‌గౌడ్, పీటర్‌పాల్స్, మహిపాల్‌గౌడ్, సామ్రాట్, చిగురు శ్రీనివాస్, కిరణ్‌గౌడ్, గారెల్ల శ్రీశైలం, మల్లేష్, బైకన్ నవీన్‌యాదవ్, రవిగౌడ్, బాలు, సిఎం మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## విద్యతోనే ఉత్తమ సమాజ నిర్మాణం

**-సెల్స్‌ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు దీపు, సంతోష్**

**నారాయణఖేడ్, నవంబరు 14, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరంతరం విద్యా అధ్యయనం చేసి ఉన్నతలక్ష్యాలుసాధించి ఉత్తమసమాజ నిర్మాణంకోసం కృషి చెయ్యాలని, అందుకు దాతలు, సమాజం తోడ్పాటు అందించాలని సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు దీప్, హారిక, గౌరవ్, దివ్య, జైపాల్, తేజు, హర్ష, ఝూన్సీ, రోహన్, సుమన్, సంతోష్ అన్నారు. శుక్రవారం జడ్పిహెచ్‌ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలోని విద్యార్థులకు రూ.30వేల విలువగల ఇంగ్లీష్ చూచివ్రాతల కాపీలను చంద్రశేఖర్ ఆచార్య కోరిక మేరకు సెల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మన్మథ కిషోర్ మాట్లాడుతూ చంద్ర శేఖర ఆచార్య సహకారంతో వివిధ స్వచ్ఛందసంస్థలవారు మా పాఠశాలకు రావడం విద్యాభివృద్ధికోసం సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సెల్ స్ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు రాజశేఖర్, జైపాల్‌రెడ్డి, హమీద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వస్ఫూర్తిని చాటిన గీతం విద్యార్థులు

**పటాన్‌చెరు, నవంబరు 14, ప్రభాతవార్త:**
బాలల దినోత్సవాన్ని శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదు విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. ప్రతి యేడాది మాదిరే, ఈసారికూడా జాయ్ ఆఫ్ గివింగ్ పేరిట నల్లగండ్లలోని శిశుమంగళ్ అనాథాశ్రమ విద్యార్థులను గీతంకు ఆహ్వానించి, రోజంతా వారిలో ఉత్సాహాన్ని నింపడమే గాక, దయ, దాతృత్వస్ఫూర్తిని చాటారు. వారి లో కొంగొత్త ఆశలను రేకెత్తించారు. శిశుమంగళ్‌కు చెందిన ముగ్గురు స్వచ్ఛందసేవకుల నేతృత్వంలోని 47మంది బాలలను ఎంబిఎ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గీతం ప్రాంగణానికి ఆహ్వానించి, వారితో కలిసి ఆనందంగా, వినోదాత్మకంగా, అర్థవంతమైన కార్యక్రమాలతో రోజంతా గడిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్ వర్మ, బిస్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పాల్గొని, విద్యార్థుల చొరవను ప్రశంసించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సమష్టిగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్‌డే

**జోగిపేట, నవంబరు 14, ప్రభాతవార్త:**
జోగిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్‌డే కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం అందోలులోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్, స్లేట్లు, బిస్కెట్లు పంపిణీచేశారు. అనంతరం డయాబెటిక్‌డే కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్రాంత ఉద్యోగస్థుల భవనంలో 51 మంది రిటైర్డ్ ఉద్యోగులకు షుగర్‌వ్యాధి నిర్ధారణపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బి.రవిశేఖర్‌రెడ్డి, జిల్లా డయాబెటిస్ ఛైర్మెన్ రామక్రిష్ణ, క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రదీప్‌గౌడ్, జిఆర్ మధుసూధన్‌రెడ్డి, కార్యదర్శి జి.సంతోష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, సభ్యులు నవీన్, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, రాధాక్రిష్ణగౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**నారాయణఖేడ్, నవంబరు 14, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్‌గిద్ద మండల పరిధిలోని కేశ్వర్ గ్రామనివాసి ములుగే శారద సిఎంఆర్‌ఎఫ్‌చెక్కు 27000 రూపాయలను లబ్దిదారులకు అందజేసిన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి రాష్ట్రకాంగ్రెస్ నాయకులు, విఠల్‌రావుపాటిల్ మాజీసర్పంచ్, పండిత్‌నాయక్ సీనియర్ కాంగ్రెస్‌నాయకులు, కాశీనాథ్, బస్వరాజ్, మస్తాన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



జహీరాబాద్‌లో చిల్డ్రన్స్‌డేలో విద్యార్థులు



చౌటకూరులో చిల్డ్రన్స్‌డేలో విద్యార్థులు



న్యాల్‌కల్‌లో చిల్డ్రన్స్‌డేలో విద్యార్థులు



పెద్దశంకరంపేటలో చిల్డ్రన్స్‌డే సంబురాలు



రామయంపేటలో చిల్డ్రన్స్‌డేలో విద్యార్థులు



పెద్దశంకరంపేటలో చిల్డ్రన్స్‌డేలో విద్యార్థులు

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:**
భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన చిల్డ్రన్స్‌డేను పట్టణంలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో స్నేహలత, శ్రీహరి, లక్ష్మి, శివమాల, సౌజన్య, సంపూర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో మహేంద్రా ట్రాక్టర్ ప్లాంట్ ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కంపెనీ జనరల్ మేనేజర్ సూర్యం, కంపెనీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పుల్‌కల్, చౌటకూరుల్లో...**

**పుల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త:**
ఉమ్మడి పుల్‌కల్ మండలంలో విద్యార్థులు బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో, సింగూరు గురుకుల బాలురవసతిగృహంలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఆయాకార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**న్యాల్‌కల్‌లో...**

**న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బాలలదినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచ్చితానందరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో...**

**పెద్దశంకరంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:**
పట్టణంలోని తొమ్మిదవ నంబర్ అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరళ, ఆయా శాంత తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...**
పెద్దశంకరంపేట పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఖసిఫా, శోభారాణి, మహిపాల్, దేవరాని, మమత, ప్రభాస్, మహేశ్వరి, రీతు, జ్ఞానేశ్వర్. శివప్రసాదులు వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

**రామయంపేటలో...**

**రామాయంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లాలో చిల్డ్రన్స్‌డే సందర్భంగా రామాయంపేట పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో చిల్డ్రన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఆక్రోశ సభ కరపత్రాల ఆవిష్కరణ

**గజ్వేల్, నవంబరు 14, ప్రభాతవార్త:**
బిసి రిజర్వేషన్ల సాధన సమితి, బిసి ఎస్సీ ఎస్టీ జేఏసిల ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కామారెడ్డిలో జిల్లా కేంద్రంలో జరిగే బిసి ఆక్రోశ సభ కరపత్రాలను శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి ఎస్సీ ఎస్టీ జేఏసి రాష్ట్ర నాయకులు కర్రోళ్ల రవిబాబు, కానుగుల రమణాకర్, కేతోజి వినోద్‌చారి, సుధాకర్, పొన్నాల కుమార్, చిప్పల యాదగిరి, నీరుడి స్వామిలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, కన్వీనర్ విశారదన్ మహారాజ్, బిసి ఫ్రంట్ నాయకులు బాలరాజుగౌడ్‌ల నాయకత్వంలో నడుస్తున్న బిసి రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేష్, కాసర్ల యాదగిరి, కోట మహేందర్, బండి నరేష్, పరశు రాములు, నర్సింలు, నర్సింగరావు, కొప్పు రవి పాల్గొన్నారు.

## శ్రీవిద్య పాఠశాలలో బాలలదినోత్సవం

**పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త:**
జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకుంటామని శ్రీవిద్యపాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌గుప్తా అన్నారు. శుక్రవారం నెహ్రూ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్యపాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికపై విద్యార్థినీవిద్యార్థులు, వెస్టన్, ఫోక్‌సాంగ్స్, మాస్‌సాంగ్స్, హిప్పప్‌సాంగ్స్‌పై చిన్నారులుచేసిన డ్యాన్సులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. డాన్స్ చూసి పేరెంట్స్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ విఠలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయులు వసుంధర, ఇందిరా, కృష్ణ, అనురాధ, దుర్గా, ప్రియాంక, వనజ, దుర్గేశ్వరి, పల్లవి, వసంత, షిలా, సుజాత, స్రవంతి, రేణుక, శ్వేత, సునీత, నిర్మల, విజయ, వసంత, విలాస్ జ్యోతిరాజ్, రవి, శ్వేతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం



బాలల దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**కొండాపూర్, నవంబరు 14, ప్రభాతవార్త:**
మల్కాపూర్ అంగన్‌వాడి కేంద్రంలో వర్క్‌షాప్, బాలల దినోత్సవ వేడుకలను చిన్నారుల అట పాటలతో శుక్రవారం.ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రంలో ప్రీ-ప్రైమరీ విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రత్యేక టీచర్స్ వర్క్‌షాప్ నిర్వహించి. నెలవారీ కార్యకలాపాలు, పిల్లల అభివృద్ధి సూచికలు, అలాగే పాఠ్యపుస్తకాలతోపాటు టిఎల్‌ఎం తయారీపై ప్రాయోగిక శిక్షణను నిపుణులు అందించారు. అదేవిధంగా బాలల దినోత్సవాన్ని స్థానిక యువ నాయకుడు అనంతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులతో కలిసి జ్యోతి ప్రద్వీజలనా చేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసి చిన్నారులకు, అంగన్‌వాడి సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనంతయ్య మాట్లాడుతూ, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడి కేంద్రాలు అందించే సేవలు గొప్పవి. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర అమూల్యం అని కొనియాడారు..కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల, అంగన్‌వాడి టీచర్లు విజయలక్ష్మి, మార్తమ్మ, వనిత, ప్రమీల, అనసూయ, స్వప్న, భ్రమరాంబ, చంద్రకళ, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, మహిళాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ బీడీ కంపెనీ లక్షల్లో దోపిడీ...!

**-2000 మంది బీడీ కార్మికులకు కుచ్చుటోపీ**
**-బట్వాడాలో 10కి బదులు, 23చెల్లింపు**
**-చూసీచూడనట్లు కార్మికశాఖ వ్యవహారంపై ఆగ్రహం**
**-పిఎఫ్ ఎగవేత నిజమే... కార్మిక శాఖ అధికారి రాజు**



ఉత్తమ్ బీడీ కార్యాలయం

**రామాయంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:**
బతుకు పోరాటం కోసం బీడీలు చుట్టి తమ రక్తాన్ని చెమటగా మార్చుకుంటున్న సుమారు 2000 మంది బీడీ కార్మికుల జీవితాలతో ఉత్తమ్ బీడీ కంపెనీ యాజమాన్యం ఆడుకుంటోంది. కార్మికులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) డబ్బును అక్రమంగా దోచుకుంటూ, వారి భవిష్యత్తుపై తీవ్రప్రభావం చూపుతోంది. నిబంధనల ప్రకారం కార్మికులవేతనంలో 10తోపాటు, కంపెనీ వాటా 10కలిపి మొత్తాన్ని పిఎఫ్ ఖాతాలో జమ చేయాల్సి ఉండగా, ఉత్తమ్ యాజమాన్యం కేవలం రెండు లేదా మూడుశాతం మాత్రమే జమచేస్తూ కార్మికులను మోసం చేస్తుంది. రామాయంపేట, మెదక్, పాపన్నపేట, నిజాంపేటవంటి పలుమండలాల్లోని కార్మికులు, యాజమాన్యం మోసానికి బలవుతుండగా, కార్మికుల హక్కులను కాపాడాల్సిన కార్మికశాఖ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నియమాలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యం...**
రామాయంపేట కేంద్రంగా ఉన్న ఉత్తమ్ బీడీ కంపెనీ చట్ట ప్రకారం బీడీ కార్మికుల పిఎఫ్ కోసం జమ చేయాల్సిన మొత్తాన్ని గణనీయంగా తగ్గిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తోంది. ఒక బీడీ కార్మికురాలు నెలకు సుమారు రూ.2500వేతనం అందుకుంటే, కార్మికురాలివాటా రూ.250, కంపెనీవాటా రూ.250కలిపి మొత్తం రూ.500 పిఎఫ్ ఖాతాలో జమకావాలి. కాని, ఉత్తమ్ బీడీ యాజమాన్యం కేవలం రూ.50నుండి రూ.60మాత్రమే కట్‌చేసి, అదేమొత్తాన్ని కలిపి జమచేస్తోంది. దీనివల్ల ప్రతి నెలా ఒక్కోకార్మికురాలికి సుమారు రూ.200 నష్టం జరుగుతోంది. కార్మికుల వేతనంనుండి కేవలం 2 లేదా 3 మాత్రమే పిఎఫ్ కింద కట్‌చేస్తూ, కంపెనీ కూడా తక్కువమొత్తాన్ని జమచేస్తోంది. కొంత మంది కార్మికులకు రూ.20, రూ.30 కూడా కట్ చేస్తున్నట్లు వారు చెప్తున్నారు.

**ప్రతి నెలా లక్షల్లో దోపిడీ..!**
సుమారు 2000 మంది కార్మికులకు ఈ విధంగా పిఎఫ్ ఎగవేతకు పాల్పడటం వల్ల, ఉత్తమ్ బీడీ కంపెనీ ప్రతి నెలా కార్మికుల నుండి సుమారుగా రూ.4లక్షల నుండి రూ.5లక్షల రూపాయల వరకు పిఎఫ్ చెల్లించకుండా తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. గత కొన్నిసంవత్సరాలుగా ఇదేపద్ధతి కొనసాగుతుండటంతో, బీడీ కార్మికులకు పెద్దమొత్తంలో ఆర్థికనష్టం వాటిల్లింది. కార్మికులు కష్టాన్ని నమ్ముకుని జీవిస్తుంటే, యాజమాన్యం వారిశ్రమను దోచుకుంటోందని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**కార్మిక శాఖ నిరక్ష్యంపై తీవ్ర ఆగ్రహం...**
కార్మికుల హక్కుల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన కార్మికశాఖ ఈసమస్యపై దృష్టి సారించకపోవడంపై తీవ్రవిమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్మికశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఉత్తమ్ బీడీ యాజమాన్యం మోసానికి పాల్పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈవిషయంలో కార్మికశాఖ వెంటనే స్పందించి, ఉత్తమ్ బీడీ యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని, కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే జమచేయించాలని డిమాండ్‌లు వస్తున్నాయి.

**పిఎఫ్ ఎగవేత నిజమే...**
**-కార్మికశాఖ అధికారి రాజు**
ఈ ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపిన రామాయంపేట కార్మికశాఖ అధికారి రాజు పిఎఫ్ ఎగవేత జరుగుతున్న విషయం నిజమేనని ధృవీకరించారు. విచారణలో పలువురు బీడీ కార్మికులను ప్రశ్నించగా, కంపెనీ తక్కువమొత్తంలో పిఎఫ్ జమచేస్తున్నట్లు తేలిందన్నారు. వివరాలను పిఎఫ్ అధికారుల దృష్టికితీసుకెళ్లి తగుచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న కల్వకుంట్ల కవిత

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

**జాగృతి అధ్యక్షురాలు కవిత**

**నర్సాపూర్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బడాబాబుల భూములను కాపాడేందుకే ట్రిబుల్ ఆర్ ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మార్చి సర్వే చేయడం జరిగిందని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు జాగృతి జనంబాటలో భాగంగా శుక్రవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వనును పరిశీలించి ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులతో కలిసి మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెడ్డిపల్లి ప్రాంత రైతుల కాళేశ్వరం ప్రాజెక్టు హైటెన్షన్ విద్యుత్‌లైన్ల కోసం భూములు కోల్పోవడం జరిగిందని, మరోసారి ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టు నిర్మించడం వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు సరైన ధరను ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఆమె రైతులకు హామీ ఇచ్చారు. అంతకుముందు నర్సాపూర్‌లోని నలంద పిఎన్ రెడ్డి పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పి.ఎన్.రెడ్డి జాగృతి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మెదక్ జిల్లా ఇన్చార్జి యాదగిరి నవీన్ జాగృతి బృందం రైతులు విద్యార్థులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు, పోలీసులు

**నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :** పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు, పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ టీం శుక్రవారం ఉదయం నర్సాపూర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా డీసీఎంలో 165 క్వింటాళ్ల 70 కిలోల రేషన్ బియ్యం లభించినట్లు తెలిపారు. డీసీఎం డ్రైవర్ పరడ మురళిని అదుపులోకి తీసుకొని వివరాలు అడిగినట్లు తెలిపారు. రేషన్‌బియ్యం నల్గొండ నుంచి నారాయణఖేడ్ తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిపారు.పట్టుబడిన రేషన్‌బియ్యాన్ని గోదాంకు తరలించినట్లు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ తాటి నర్సింలు తెలిపారు. తనిఖీలు టాస్క్‌ఫోర్స్ డిఎస్‌పి, సీఐ, డిఎస్ఓ నిత్యానంద్, నర్సాపూర్ ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు.

**నర్సాపూర్, నవంబరు 14, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఘన విజయం సాధించగా శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల మల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు బాణాసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, ఉదయ్‌కుమార్, లలిత నర్సింగ్, అశోక్‌గౌడ్, శ్రావణ్‌కుమార్, విజయ్‌యాదవ్, నందుయాదవ్, కృష్ణగౌడ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, గుర్రాల అశోక్, రవిశంకర్ ,అజ్మత్, రిజ్వాన్, పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆంటీ డ్రగ్స్‌పై అవగాహన

**వెల్దుర్తి, నవంబరు 14, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీరాయరావ్ సరస్వతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ ఉమెన్ ట్రాఫికింగ్, మెంటల్ హెల్త్, ఫిజికల్ హెల్త్, బాల్య వివాహాల వంటి అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించడం జరిగింది. అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు స్టూడెంట్ కౌన్సిలర్ ఏ.స్వామి, వృక్షశాస్త్ర అధ్యాపకులు నరసింహులు, అర్థశాస్త్ర అధ్యాపకులతో పాటు అధ్యాపకేతరుల సమక్షంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల వచ్చే అనర్థాల గురించి విద్యార్థులకు వివరంగా తెలపడం జరిగిందన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా బాలల దినోత్సవం

**వెల్దుర్తి, నవంబరు 14, ప్రభాతవార్త:**
మండల కేంద్రలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు.



బాలలదినోత్సవం సందర్భంగా చిన్నారుల ఆటపాటలు

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు మాసాయిపేట విద్యార్థి

**వెల్దుర్తి, నవంబరు 14, ప్రభాతవార్త:**
ఈనెల 15 నుంచి నల్గొండలో జరగనున్న 69వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడలు ఫుట్‌బాల్ అండర్ 17 ఛాంపియన్‌కు మాసాయిపేట విద్యార్థి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థి హేమంత్‌ను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న హేమంత్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రామరాజు మధుసూదన్‌రావు తెలిపారు. మెదక్‌లో గత నెలలో జరిగిన మోడీ మెదక్ జిల్లా జట్టు ఎంపికలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE
PRL DISTICT JUDGE
AT: SANGAREDDY
GW.OP. No. 33 OF 2025

Between :
Tupakula Subhash Goud
Kum. Tupakula Vaishnavi @ Tupakula Vaishnavi Goud, D/o. Tupakula Subhash Goud. ...Petitioner
AND
All Concerned. ...Respondents

NOTICE

To,
Whomever it may concern....
The public is hereby informed that the petitioner namely Tupakula Subhash Goud filed an application under section 10 and 29 of Guardian and Wards Act,1890 vide GWOP NO. 33 of 2025 on the file of Hon'ble Principal District Judge at Sangareddy in respect of his minor daughter Tupakula Vaishnavi @ Tupakula Vaishnavi Goud under the guardianship of her natural father Tupakula Subhash Goud for appointment as guardian of his minor daughter by permitting the petitioner to alienate the Petition Schedule Property i.e., Agricultural land bearing Sy No: 451/E Ac. 0-03 gts situated at Muthangi Village, Patancheru Mandal, Sangareddy District, and the case is posted on 20.11.2025.
If anybody is having any objection in regard to this matter, they have to appear before the referred court on the said date and file objections if any along with documents or else the matter will be decided on the basis the material available on record.
// By Order of the Court//
G. Subhas Chander
Advocate
H.No. Plot No: 172, Opp: Sun Rise Hospital, Sai Krushi Colony, Sangareddy (T&D), Cell : 9440702941


దివ్యాంగుల నూతన కమిటీ

## తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ

**సిద్దిపేట రూరల్, నవంబరు 14,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్(టిజిడిజెఎసి) యాక్షన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా టిజిడిజెఎసి అధ్యక్షుడిగా పిడిచెట్టి నారాయణ, గౌరవాధ్యక్షుడిగా పిల్లి అంజయ్య, గౌరవ సలహాదారులుగా బొంగోని శ్రీశైలంగౌడ్, ఉపాధ్యక్షులుగా గంధమాల జగన్, తన్నీరు సాయిలు, ప్రధాన కార్యదర్శిగా మన్నె విష్ణు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చందనగిరి రాజు, కో-ఆర్డినేటర్‌గా గూడూరి బాబు, సహాయకార్యదర్శిగా గూడూరి దుర్గయ్య, మల్లేశం, కోశాధికారిగా గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. క్రమశిక్షణ విభాగం కన్వీనర్‌గా సురేష్, సమాచార కార్యదర్శిగా మేడోజ్ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్‌గా అరుణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా అర్జున్, శ్రీనివాస్, యాకూబ్, రజిత, శనిగరం రమేష్, నర్మెట శేఖర్‌లను ఎన్నికయ్యారు.

**మహిళా విభాగం...**

మహిళా విభాగం అధ్యక్షురాలిగా లావుద్య సరిత, గౌరవాధ్యక్షురాలిగా పందుల బాలమణి, ఉపాధ్యక్షురాలిగా కె.దేవి. ప్రధానకార్యదర్శిగా ఆకారం రాణి, కోశాధికారిగా సుగుణ, కార్యవర్గ సభ్యులుగా జ్యోతి, రజిత ఎన్నికయ్యారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న దివ్యాంగులకు నారాయణ, సరిత కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవం


శివారువెంకటాపూర్ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినిలు

**మర్కుక్, నవంబరు 14 (ప్రభాతవార్త):** భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని మండల పరిధిలోని శివారువెంకటాపూర్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు కొత్త నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, ముత్తయ్య, మధు, పద్మజ, మహేశ్వరి, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

**వేచరేణిలో...**

**చేర్యాల, నవంబరు 14, ప్రభాతవార్త :** మండలంలోని వేచరేణి అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చాచానెహ్రూ వేషాధారణతోపాటు వివిధ వేషధారణలు ప్రదర్శించగా పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయాలు, పిల్లల తల్లి తండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో...**


దుద్దెడ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, నవంబరు 14, ప్రభాతవార్త :** సాంస్కృతి కార్యక్రమాలతో విద్యార్థుల్లో మానసిక ఆనందంతోపాటు చదువులో రాణించడానికి ఎంతో దోహదపడుతుందని ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని, మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బాలయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు తప్పెట్ల యాదగిరి, రుక్మిణి, జ్యోతిప్రియా, గీత, సిఆర్పీ కిషన్, ఎఎపి కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో...**


అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు కాటం శోభరఘురామ్ మాటాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలందరికీ ఆటపాటలతో కూడిన విద్య,ఆరోగ్యంపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పుష్ప, ఆయా భారతి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి

**చేర్యాల, నవంబరు 14, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా చేర్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుల దాసరి శ్రీకాంత్ పార్టీ శ్రేణులతో కలిసి నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడేపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్లు ఆడేపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్‌గౌడ్, చెవిటి లింగం, బందెల మహిపాల్‌రెడ్డి, అంబాల రాముగౌడ్, పోతుగంటి ప్రసాద్, చింతల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, ఖాత శ్రీనివాస్, గుడాల శ్రీనివాస్, జిల్లా రాజేశం, శ్రీనివాస్, నాని, సంతోష్, రమేష్, వినయ్, రాజు, ఎండీ నాజర్, ఎండీ ఖలీం పాషా, బిక్షపతి, నాగేంద్రబాబు, దినేష్, శ్రీనివాస్,రాజేశం పాల్గొన్నారు.

## శ్రద్దగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**కొండపాక, నవంబరు 14, ప్రభాతవార్త :** విద్యార్థులు శ్రద్దగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని దేశసేవ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అకారం శ్రీను సూచించారు. శుక్రవారం జప్తినాచారం పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా భారత మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రు జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ అదేశాల మేరకు పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్బగా అయన మాట్లాడుతూ శ్రద్దగా చదువుకొని ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తెవాలని కోరారు. కార్యక్రమంలో ముస్త్యాల కిషన్, పాఠశాల హెచ్‌ఎం కొదారి నర్సింలు, మాజీ సర్పంచ్ కనకయ్య, బిఅర్‌ఎస్ మండల్ నాయకుడు వెంకటరమణ, రేపాక స్వామి, పబ్బోజు బాల్‌రాజు, కర్ణాకర్, నాగరాజు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కలగనాలి..సాకారం చేసుకోవాలి

### సిద్దిపేట సిపి విజయ్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి**



మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రతి ఒక్కరి జీవితంలో ఒక కల ఉండాలని ఆ కలను సాకారం చేయడం కోసం ప్రతి రోజు కష్టపడితే లక్ష్యాన్నిచేరుకుంటారని సీపీ ఎస్.ఎం.విజయ్ కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభద్రత భావంతో ఉండొద్దని సమాజంలో చాలా అవకాశాలు ఉన్నాయని మంచి పేరుతో లక్ష్యాన్ని చేరుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో నిలవాలని బాలలకు సూచించారు. తాము సైతం క్విజ్, పేపర్స్, కాంపిటేషన్ అన్ని చూస్తూ చదువుకొని ఈ స్థాయికి వచ్చామని తెలిపారు. భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూకు పిల్లలంటే చాల ఇష్టమని అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం బాగా తీసుకోవడంతో పాటు రోజు వ్యాయామం చేయాలన్నారు. పాఠశాలల్లో, గురుకులాలల్లో, సమాజంలో కానీ ఎక్కడా ఎలాంటి నేరాలు నమోదైన ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే 100 కాల్ చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకొని సమయం వృధా చేయకుండా చదువుకోవాలన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కృప భవనం, బాలసదనం, ఆశా జ్యోతి, శిశుగృహ, నిషన్ బాలసదనం పిల్లలు పాల్గొన్నారు. బాలసదనం చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. నిషన్ బాలసదనం పిల్లలు భగవద్గీత శ్లోకాలు అలపించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం బాలికల సంరక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఒ శారదా, డిఆర్వో నాగరాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్‌ఆర్య, డిఎం అండ్ హెచ్‌ఓ ధనరాజ్, డిపివో వినోద్‌కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సాయి పాల్గొన్నారు.


సామూహిక సహస్రనామ కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చన

**సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శ్రీగౌరీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక మాసంలో భాగంగా శ్రీగౌరీ మాతదేవికి సామూహిక సహస్రనామ కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులందరికీ దేవాలయం ఆధ్వర్యంలో పూజాసామాగ్రి అందజేశారు. పూజ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నీలకంఠ సమాజ అధ్యక్షులు గుండ్ల యోగేశ్వర్, గౌరవా సలహాదారులు లోక లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి కాల్వ శ్రీకాంత్, కాల్వ శంకర్, ప్రచార కార్యదర్శి కడవెర్గు రాజు, నారాయణ, అప్పయ్యగారి సుధాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దీపాల కాంతులతో వెలిగిన నాచగిరి క్షేత్రం


త్రిశూల ఆకారంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

**వర్గల్, నవంబరు 14 (ప్రభాతవార్త):** కార్తీకమాసంలో 23వ రోజు శుక్రవారం నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రం దీపకాంతులతో వెలిగిపోయింది. ఉదయం నుండి శ్రీ లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయం ఆవరణలో త్రిశూల ఆకారంలో ఏర్పాటుచేసిన ప్రమిదలను భక్తులు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి విజయరామారావు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## పాఠశాలలో వంటగదిని ప్రారంభించిన ఎంఈవో


కర్కపట్ల ప్రాథమికోన్నత పాఠశాల వంటగదిని ప్రారంభిస్తున్న ఎంఈవో వెంకటరాములు

**మర్కుక్, నవంబరు 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కర్కపట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ ప్రైవేట్ కంపెనీ నూతనంగా నిర్మించిన వంటగదిని శుక్రవారం మండల విద్యాధికారి వెంకటరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు వంటగది ఎంతో అవసరమని, వంటగది నిర్మాణానికి నిధులు అందజేసిన కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, ఉపాధ్యాయులు మల్లేశం, కొడారి దీప, ఏఏపిసి చైర్‌పర్సన్ అన్వర్, బాలకృష్ణ, సుగుణాకర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, నర్సింలుగౌడ్, మహేందర్, శ్రీశైలం, సార గణేష్, ఉపాధ్యాయులు రవీందర్‌నాయక్, రాజు, నవనీత, నాగశ్రీ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## కాశిపూర్ కేజీబీవిలో ఘనంగా బాలల దినోత్సవం

**కంది, నవంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాశిపూర్‌లోని కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని విద్యార్థులు ఆడంబరంగా జరుపుకున్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీబచావో బేటీపడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కంది మెడికల్ ఆఫీసర్ సాయిశంకర్, కేజీబీవిపాఠశాల స్పెషల్ ఆఫీసర్ మీరాబాయి, డిసిపిఉ రత్నం, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ యాదగిరి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, ఏయన్‌యమ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

## మిట్టపల్లిలో అఖిల భారత సహకార వారోత్సవాలు

**సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త :** అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాలక సభ్యులు, డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

## స్వామి వారికి జిల్లా పంచాయతీరాజ్ అధికారి పూజలు


డిపిఒ వినోద్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబరు 14, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని శుక్రవారం జిల్లా పంచాయతీరాజ్ అధికారి(డిపిఒ) వినోద్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయాన్ని, పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ, రోడ్లు శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌వర్మ, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేరళ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు


స్వయం పాలన దినోత్సవ వేడుకల దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 14, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటామని, నెహ్రూకి పిల్లలంటే ఇష్టమన్నారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలియన్స్ తెలంగాణ గ్రోత్ డెవలప్‌మెంట్ సమావేశం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని అలియన్స్ జిల్లా గవర్నర్ గందే ఈశ్వర్ చరణ్ అధ్యక్షతన శుక్రవారం అలియన్స్ తెలంగాణ గ్రౌత్ డెవలప్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రెసిడెంట్ ఆర్‌కె సక్సేనా, అలియన్స్ ఫౌండర్ బిటి రాజు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ డిబిజి శాస్త్రీ, సౌత్ మల్టీపుల్ వైస్ చైర్మన్ మోర అంజయ్య, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని గవర్నర్లు, అంతర్జాతీయ, మల్టీపుల్, వివిధ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో కొత్త సభ్యుల సంఖ్య, లైఫ్ మెంబర్ల సంఖ్య, జిల్లాల సంఖ్య పెంచాలని సేవా కార్యక్రమాలు చేయాలని పౌండర్ తిరుపతిరాజ్ సూచించారు. అన్ని జిల్లా అధికారులకు టార్గెట్ పెట్టి పర్మినెంట్ ప్రాజెక్టు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పుస్తెమట్టెలు, బీరువా, ఐరన్ రాక్, గ్రాండర్, ఓల్డ్ ఏజ్ హోమ్‌కు 3 డ్రైనింగ్ టేబుల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈశ్వర్‌చరణ్, అత్మరాములు, వైకుంఠం, వనజ, బాలచందం, అంతయ్య, శివకుమార్, కృష్ణమూర్తి, ధనుంజయ,రేణుక, కృష్ణమూర్తి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను కేంద్ర మంత్రి పట్టించుకోవాలి

### బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త**


మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

రాష్ట్రంలోని పత్తి పండిచిన రైతుల ఇబ్బందులను కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టించుకోవాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ డిమాండ్‌చేశారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పత్తి పంట పండించిన రైతులు పత్తి అమ్ముకోవాలంటే సిసిఐకి సంబంధించి మద్దతు ధర 8100/ పొందాలంటే కపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్‌లో రైతుకు సంబంధించి 24 అంశాలు పొందుపరచాలని, రైతు పత్తిని అమ్ముకునేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వెళ్లినప్పుడు తేమశాతం నిబంధనల కంటే ఎక్కువగా ఉంటే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో పత్తిని ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేస్తే ఇప్పుడు 7, క్వింటాలకు తగ్గించారని, మోదీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులు కనబడుతున్నాయన్నారు. సిసిఐలో అమ్ముకోలేని రైతులకు ప్రైవేట్‌కు అమ్ముకుందామంటే, మద్దతు ధర కంటే 2 వేలు తక్కువ కొనుగోలు చేయడంతో ఆరుకాలం కష్టపడి పండించిన మద్దతు ధర పొందకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇంకా నష్టం జరగకుండా ఉండేందుకు కపాస్ కిసాన్ యాప్ ను రద్దుచేసి రైతులు సులభంగా అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు రైతులు ఐలయ్య, అంజవ్వ, బాలయ్య తదితరులు ఉన్నారు.


స్వీట్లు పంచుకొని సబంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**సిద్దిపేట అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్, బిజెపిలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం చెంపపెట్టు లాంటిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు), నాయకులు పయ్యావుల ఎల్లం, సాకి అనంద్, ముద్దం లక్ష్మీ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మధు, గయాజుద్దీన్, సందీప్‌యాదవ్, నజ్జు, షఫయాజ్, సనా,రజిని, సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

**కెసిఆర్ దత్తత గ్రామంలో...**


ఎర్రవల్లిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**మర్కుక్, నవంబరు 14 (ప్రభాతవార్త):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం సాధించడంతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లిలో ఆ పార్టీ నాయకులు టపాకాయలు పేల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమం వల్లే జూబ్లీహిల్స్‌లో గెలుపు సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రాములు, గోపిరెడ్డి, రామచంద్రారెడ్డి, రఘుపతిరెడ్డి, బాల్‌నర్సయ్య, స్వామి, రమేష్, భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

**నెంటూరులో...**


నెంటూర్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**వర్గల్, నవంబరు 14 (ప్రభాతవార్త):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని నెంటూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ కార్తిక్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు మహబూబ్, స్వామి, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయంతో రేవంత్ పాలనపై ప్రజల ముద్ర

**నంగునూర్/మిరుదొడ్డి, నవంబరు 14, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌కుమార్ గెలుపుతో మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సాదుల పవన్‌కుమార్, మండల మాజీ అధ్యక్షులు ఎం.డి. ఇమ్రాన్ మాట్లాడారు .జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికాయన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో...**


టాపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**కొండపాక, నవంబరు 14, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ కంచుకోటలో కాంగ్రెస్ పార్టీ పగవేసిందని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు అన్నారు. శుక్రవారం వెలికట్ట క్రాస్ రోడ్డవద్ద మాజీ ఎంపిటిసి చింతల సాయిబాబాతో కలిసి అయన విలేకరులతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టరని తెలిపారు. అనంతరం రాజీవ్ రహదారిపై పాటసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేంకటేశం, మాజీ ఎంపిటిసి అంజనేయులు, నాయకులు గజవెల్లి సుదర్శన్, యాదయ్య, ప్రభాస్, రమేష్, కొమురయ్య, పెద్దంకుల శ్రీకాంత్, త్రినేష్, రేపాక స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కుకునూరుపల్లి, కొండపాక మండల కేంద్రాల్లో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా టాపాసులు కాల్చి కాంగ్రెస్ నాయకులు సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మంచాల కనక రాములు అనసూయ, పంబాల సురేందర్, ఏర్పుల మల్లేశం, అండాలు, రెడ్డమైన రవీందర్, మంజే స్వామి పాల్గొన్నారు.

**బిఆర్‌ఎస్ అసత్యప్రచారాన్ని తిప్పికొట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్ అసత్యప్రచారాన్ని తిప్పికొట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి బీసీ వాదానికి బలపర్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్‌గౌడ్, మిరుదొడ్డి గ్రామ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్ అన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపొందడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో నాయకులు వంజరి సురేష్,నేరండ్ల భూమాగౌడ్, జిగ్రీ ప్రశాంత్, బుజ్జి గణేష్, ఎర్రోళ్ల నరసింహులు, ముక్కపల్లి రాజు,మొగుళ్ల కుమార్, మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కాంగ్రెస్‌దే**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని నేషనల్ కాంగ్రెస్ వారిర్ జిల్లా అధ్యక్షులుగా గజభీంకర్ అశోక్ అన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 14,ప్రభాతవార్త:** సిద్దిపేటలోని మెరిడియన్ బ్రాంచ్‌లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాని పండింట్ జవహర్‌లాల్ నెహ్రు జయంతి సందర్భంగా నిర్వహించిన స్వయం పాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి మహేందర్, మేనేజింగ్ డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజవెంకరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయంపై సంబరాలు


జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల సంబరాలు


జహీరాబాద్‌లో కాంగ్రెస్ నేతల సంబరాలు


కౌడిపల్లిలో కాంగ్రెస్ నేతల సంబరాలు


జోగిపేటలో కాంగ్రెస్ నేతల సంబరాలు


పటాన్‌చెరులో కాంగ్రెస్ నేతల సంబరాలు


జిన్నారంలో కాంగ్రెస్ నేతల సంబరాలు


హత్నూరలో కాంగ్రెస్ నేతల సంబరాలు


సదాశివపేటలో కాంగ్రెస్ నేతల సంబరాలు

**జూబ్లీహిల్స్ లో...**

**రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త:**
జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ నియోజకవర్గ చరిత్రలోనే భారీ మెజార్టీతో బిఆర్‌ఎస్ సిట్టింగ్ స్థానంపై విజయం సాధించడం పట్ల కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. పటాకులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మావిన్‌గౌడ్, నవీన్‌గౌడ్, పీటర్‌పాల్స్, మహిపాల్‌గౌడ్, స్రామ్రాట్, చిగురు శ్రీనివాస్, కిరణ్‌గౌడ్, గారెల్ల శ్రీశైలం, మల్లేష్, బైకన నవీన్‌యాదవ్, రవిగౌడ్, బాలు, సిఎం మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు పటాకులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకు ంటూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జహీరాబాద్‌పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శుక్లవర్ధన్ రెడ్డి, మహ్మద్ జాఫర్, నరేష్, గుండారెడ్డి, రాములు, జమిలాలోద్దిన్, మల్లికార్జున్‌రెడ్డి, అక్బర్, ముల్తాని, ఇనాయత్, యునస్, మోతీరాంనాయక్, నాగేష్, కాశీనాథ్, చిన్న, శాంత్‌కుమార్, నర్సింహారెడ్డి, జగన్మోహన్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ఇమామ్‌పటేల్, దిలీప్, ఇస్మాయిల్, మల్లికార్జున్, దత్తు, జహీర్, అరబ్బీ, జమిల్, హర్షవర్ధన్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజునాయక్, మల్లికార్జున్, వినోద్‌రాథోడ్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కౌడిపల్లిలో...**

**కౌడిపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త:**
కౌడిపల్లి మండలకేంద్రంలోని 765డి జాతీయ రహదారిపై మండలపార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో భారీగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీచేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వీరితోపాటు కాంగ్రెస్‌పార్టీనాయకులు పర్వతాలు, మాటూరి శాఖయ్య, చిలుముల చిన్నం రెడ్డి, రమేష్, నరహరి, వీరాగౌడ్, కిరణ్‌గౌడ్, వీరారెడ్డి, గౌడిచర్ల పాండు, కూరగాయల రాములు, ఒబలాషి సత్యనారాయణగౌడ్, పుండరీకంగౌడ్, ఒబలాషి ప్రభాకర్‌గౌడ్, సంబారపు తిరుమల్లేశ్, కోడిపాక రవితోపాటు ఆయాగ్రామాల నుండి విచ్చేసిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:**
అందోలు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జోగిపేటలో జోగినాథ్ చౌరస్తాలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు, నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శరత్‌బాబు, పిట్ల లక్ష్మణ్, కొశికెశక్ర్తర్, చందర్, దుర్గేష్, గోహెర్‌ఆలి, అబ్బాస్ ఆలి, డాకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పటాన్‌చెరులో...**

**పటాన్‌చెరు, నవంబరు 14, ప్రభాతవార్త:**
జుబ్లీహిల్స్‌లోని సిఎం పార్టీ ఆఫీసులో జరిగిన మీడియా సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. మంత్రులతో కలసి సంబరాలో పాల్గొన్నారు.

**జిన్నారంలో...**

**జిన్నారం, నవంబరు 13, ప్రభాతవార్త:**
బొల్లారం మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని పార్టీ కార్యకర్తలు విజయోత్సాహంలో మునిగిపోయారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి, యువ నాయకులు అబ్దుల్ బషీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, ఎన్‌ఎస్‌యుఐ సోహెల్, నాయకులు పాండు, శంకర్, మచ్చ శీను, మైనార్టీ అధ్యక్షులు అమీర్‌ఖాన్, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**హత్నూరలో...**

**హత్నూర, నవంబరు 14, ప్రభాతవార్త:**
హత్నూర మండలకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని దౌల్తాబాద్ చౌరస్తాలో టపాకులు కాల్చి స్వీట్లు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మైనారిటీస్ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి ఎం.ఎ. హకీమ్, మండలపార్టీ అధ్యక్షులు కర్ర కృష్ణ, మాజీ అధ్యక్షులు కిష్టయ్య, దౌల్తాబాద్ మాజీసర్పంచ్ కొన్నాల వెంకటేష్, మాజీ జడ్పిటిసి ఆంజనేయులు, సత్యం, యాదగౌడ్, రియాజ్, శ్రీకాంత్, ప్రసాద్, నవీన్, అజీజ్, సాధక్ అలీ, సతీష్, శ్యామ్, నవీన్, ఆంజనేయులు ఇబ్రహీం, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు పట్ల సబరాలు

**సదాశివపేటలో...**

**సదాశివపేట, నవంబరు 14, ప్రభాతవార్త:**
సంగారెడ్డిజిల్లా సదాశివపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు మిఠాయిలు తినిపించుకుంటూ టపాసులు కాలుస్తూ పార్టీ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన


కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఏఓ రాంప్రసాద్

**రేగోడ్, నవంబరు 14, ప్రభాతవార్త:**
పత్తిపంటను పండించిన రైతులు మద్దతుధరను అందుకునేందుకు సిసిఐకి పత్తిని తరలించాల్సి ఉంటుందని, సిసిఐకి తరలించేందుకు రైతులు కపాస్ కిసాన్‌యాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకుని వినియోగించాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల పరిధి లోని ఆర్ ఇటిక్యాలగ్రామంలో రైతులకు కపాస్ కిసాన్‌యాప్‌పై అవగాహన కల్పించారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటను మధ్య దళారులకు అమ్ముకుని ఆగంకావొద్దని, సిసిఐకేంద్రానికి తరలించి ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మహేశ్, రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పాటల క్యాసెట్ ఆవిష్కరణ

**రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త:**
అయ్యప్పస్వామి దర్శనం కోసం పాదయాత్ర చేస్తున్న భక్తుల కోసం తెల్లాపూర్ మున్సిపాలిటీ వెలిమెల గ్రామానికి చెందిన శ్రీ ధర్మశాస్త్ర మ్యూజికల్ టీం రూపొందించిన గరుకు రోడ్డు పాటను నాయకులు గూడెం మహిపాల్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. బిహెచ్‌ఈఎల్ అయ్యప్ప మమాదేవాలయం ఆవరణలో ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాక భకక్తుల సమక్షంలో ఈ పాటను ఆవిష్కరించారు. వెలిమెల గ్రామానికి చెందిన ఆర్‌కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు,బిఆర్ఎస్ యువ నాయకులు రాజ్‌కుమార్ సౌజన్యంతో రూపొందించిన పాటను గాయకులు రాము అద్నాన్ పాడగా నడిమింటి లిఖిత్ రంచించగా, హనీ మాస్టర్ సంగీతాన్ని అందిచారు. శబరి మలకు పాదయాత్ర చేసే భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులను పాటలో చక్కగా స్వరపర్చారని నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి రాజ్‌కుమార్‌ను అభినిందించారు.

## కపాస్ కిసాన్‌పై రైతులకు అవగాహన

-ఏడిఏ బిక్షపతి

**న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇబ్రహింపూర్ గ్రామంలో పత్తి రైతులకు కిసాన్ కపాస్ యాప్‌పై శుక్రవారం వ్యవసాయ ధికారులు అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ సహాయ పంచాలకులు (ఏడిఏ) గ్రామాల్లో పత్తి పంట దిగుబడి ఎకరానికి 7 క్వింటాళ్లుగా నిర్ణయించడం జరిగిందని, దిగుబడి 7 క్వింటాళుకు మించి వస్తే ఏఈఓ వద్ద నమోదు చేయించుకుంటే సిసిఐలో పత్తిని కొనుగోలు చేస్తారన్నారు. కౌలు రైతులు భూమి యజమాని ఆధార్ ఓటిపి ద్వార వారి సమ్మతితో పత్తిని సిసిఐలో అమ్ముకోవచ్చున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ, ఏఈఓఈనా రాథోడ్, రైతులు పాల్గొన్నారు.

## విమానంలో ప్రయాణికుడికి సమయోచిత వైద్యం

-డాక్టర్ శ్రీనివాస్, ఎయిర్ ఇండియా సేవాభావానికి ప్రశంసలు


వైద్యాన్ని అందించిన దృశ్యం

**పటాన్‌చెరు, నవంబరు 14, ప్రభాతవార్త:**
ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఒకరికి అత్యవసర వైద్య పరిస్థితిని విమాన సిబ్బంది అత్యంత వేగంగా గుర్తించి స్పందించడం, అదే విమానంలో మహేశ్వర మెడికల్ కళాశాల, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అత్యవసర వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడడంతో తోటిప్రయాణికులతో ప్రశంసలు అందుకున్నారు. గురువారం రాత్రి పదిన్నర గంటల సమయంలో ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న ఓవ్యక్తికి ఆకస్మికంగా తీవ్రమైన హైపర్‌వెంటిలేషన్ ఏర్పడి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్పందించిన కెప్టెన్ ఇచ్చిన మెడికల్ అసిస్టెన్స్ కాల్‌కు స్పందించిన మహేశ్వర మెడికల్ కళాశాల, హాస్పిటల్ డిప్యూటీ మెడికల్ సూపర్ డెంట్ డా. శ్రీనివాస్ పామర్తి ముందుకు వచ్చి ప్రయాణికుడిని పరిశీలించారు. డా.శ్రీనివాస్ పరిస్థితిని వెంటనే అంచనా వేసి అవసరమైన సహాయక చర్యలు చేపట్టి, రోగి శ్వాసను స్థిరపరిచారు. ఆయన సమయోచిత వైద్యసేవల వల్ల ప్రయాణికుడు విమానం దిగే సమయానికి పూర్తిగా స్థిరస్థితికి రావటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానం హైదరాబాద్‌కు సురక్షితంగా చేరుకున్న అనంతరం ఆ వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించారు.ఎయిర్ ఇండియా సిబ్బంది మరియు డా.శ్రీనివాస్ సమన్వయంతో తీసుకున్న చర్యల వల్ల ప్రమాదకర పరిస్థితిని నివారించాయని డా.శ్రీనివాస్, విమానసిబ్బంది చేసిన సేవలను మహేశ్వర మెడికల్ కళాశాల ప్రతినిధులు, ప్రయాణికులు ప్రశంసించారు

## పుష్కరిణి గుండం జాతర మహోత్సవం

-పల్లకీసేవ ఊరేగింపు

**సదాశివపేట, నవంబరు 14, ప్రభాతవార్త:**
కార్తీక బహుళదశమి శుక్రవారం పట్టణంలో జానకి రఘునాథ్ పుష్కరిణి గుండం జాతర మహోత్సవం కార్యనిర్వాహకులు నరసింహారావు కులకర్ణి వారి భక్త బృందం ఆధ్వర్యంలో మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి వార్లకు లఘున్యాసక పూర్వక రుద్రాభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి11 గంటలకు శ్రీవార్ల పల్లకి సేవను డప్పు వాయిద్యాలు భజన కార్యక్రమం ద్వారా శ్రీవార్ల సమాధి స్థలం పుష్కరిణి వరకు చేరుకున్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్ర వేళలో దీపారాధన, రాత్రి 10 గంటల నుండి తెల్లవార్లూ వివిధ భజన భక్తబృందాలచే భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 15, 16, తేదీలలో నిర్వహించే ధార్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీవార్ల కృపకు పాత్రులు కావాలన్నారు. కార్యక్రమంలో రమేష్. రాజశేఖర్, మనోహర్, బసవరాజ్, రామ్‌రెడ్డి, ఓదెల మాణిక్‌రావు, శశిధర్, వెంకటేశం, పరశురాములు, రఘు, తదితర భజన భక్తబృందం పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ జట్టు మేనేజర్‌గా నిర్మల

**అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త:**
ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్ జట్టు మేనేజర్‌గా మండలకేంద్రమైన అల్లాదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఈటిగా విధులు నిర్వహిస్తున్న ఎ.నిర్మలను నియమించినట్లు పాఠశాల క్రీడా సమాఖ్యనిర్వాహక కార్యదర్శి ఆర్.నాగరాజు తెలిపారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి 17 సంవత్సరాల లోపు బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు నిర్మల మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. తన ఎంపికకు సహకరించిన కార్యదర్శి నాగరాజుఉ, ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి దేవానంద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పథకాలు సాధించేలా క్రీడాకారులకు తర్ఫీదు ఇస్తామన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు పనులను వేగవంతం చేయాలి

-సర్వీస్ రోడ్డు మధ్యలో హైటెన్షన్ స్తంభాలను తొలగించండి
-అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి
-ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి


రోడ్డుపనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 14, ప్రభాతవార్త:**
ముంబై నేషనల్ హైవే 65రోడ్డు పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఎ, ట్రాఫిక్, ట్రాన్స్కో, జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్, టిజి ఐఐసి, టిజి ఎస్పిడిసిఎల్ విభాగాల అధికారులతో కలిసి రోడ్డు పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా త్వరితంగా నిర్మించాలన్నారు. హైవేకు రెండువైపుల సర్వీసురోడ్డు మార్కింగ్ ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను తొలగించాలన్నారు. అవసరమైన చోట్ల ఫ్లైఓవర్ అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలన్నారు. హెచ్‌ఎండిఎ విభాగాల అధికారులు సర్వీస్ రోడ్డు పనులు జరగకముందే వాటర్ వర్క్స్ పనులు పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవే రోడ్డు పక్కన నిర్మించే సర్వీస్ రోడ్లలో హైటెన్షన్ స్తంభాలను ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి అసహనం వ్యక్తంచేశారు. హైటెన్షన్ స్తంభాల ఏర్పాటులో ప్రజలు అనేకరకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, సమస్యలకు దారితీసే స్తంభాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్‌రోడ్డు మార్కింగ్‌లోపల ఉన్న హోర్డింగ్స్, అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు సంస్కారం అవసరం

-ఆర్‌డిఓ రమాదేవి


బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఆర్‌డిఓ రమాదేవి

**అల్లాదుర్గం, నవంబరు 14, ప్రభాతవార్త:**
విద్యార్థులకు చదువుతోపాటు సంస్కరం అవసరమని ఆర్‌డిఓ రమాదేవి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని ముస్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలను, అంగన్‌వాడీ, వరి కొనుగోలు కేంద్రాలను ఆర్‌డిఓ పరిశీలించించారు. పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి ఆర్‌డిఓ పూలమాలలువేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు బహు మతులు అందచేశారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనం పరిశీలన...**
ముస్లాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆర్‌డిఓ పరిశీలించి విద్యార్థులకు సిద్ధంగా ఉంచిన మధ్యాహ్న భోజనాన్ని ఆర్‌డిఓ రమాదేవి పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకునేలా చూడాలని బాధ్యులకు ఆర్‌డిఓ సూచించారు.

**ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలి...**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓ రమాదేవి కొనుగోలు కేంద్రాల బాధ్యులకు సూచించారు. ముస్లాపూర్‌లోని సొసైటీకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్‌డిఓ పరిశీలించి బాధ్యులకు పలు సూచనలు చేశారు. ఆయాకార్యక్రమాల్లో తహసీల్దార్ మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరి జోన్స్, ఉపాధ్యాయులు సంధ్యారాణి, యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ముస్లాపూర్ పంచాయతీకార్యదర్శి నాగరాజు, నాయకులు నార్సిని, నర్సింలు, రాజు, చక్రపాణి ఉన్నారు.

## బాల్యవివాహాల నివారణకు అధికారులు కృషిచేయాలి

-డిడబ్ల్యుఓ హేమభార్గవి


బాల్యవివాహాల నివారణపై ప్రసంగిస్తున్న జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి హేమభార్గవి

**కౌడిపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త:**
బాల్యవివాహాల నివారణలో అధికారులు తమ వంతు కృషి చేయాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి హేమభార్గవి పేర్కొన్నారు. శుక్రవారం కౌడిపల్లిలో గత రైతువేదికలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన, పిల్లల అభివృద్ధిపై అధికారులకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిడబ్ల్యువో హేమభార్గవి, డిఎల్‌పివో సాయిబాబా ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి హేమభార్గవి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగితే అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలు జరగకుండా చూసి మెదక్ జిల్లాలో బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని ఆమె సూచించారు. 18ఏళ్ల లోపు బాలికల జాబితా తయారుచేసి ఎవరు ఏంచేస్తున్నారో గమనించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలని కోరుకుంటూ మధ్యలో చదువుమానేస్తే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చదివించేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు ఆమె హితవు పలికారు. పిల్లలచేత పని చేయించడం నేరం అని, స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణసైతం ఇప్పించాలని ఆమె గుర్తుచేశారు. కిశోర బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాలని ఆమె సూచించారు. అనంతరం చిన్నపిల్లలను తొట్టెలోవేసి బారసాల నిర్వహించారు. అనంతరం రైతువేదిక వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈమెతోపాటు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీత, తహసీల్దార్ కృష్ణ, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో రామారావు, డాక్టర్ ఫేర్నాజ్, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు సుశీల, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి మహిళలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీతాలకు నోచుకోని జిపిఓలు

**చౌటకూరు, నవంబరు 14, ప్రభాతవార్త:**
గత రెండునెలలుగా జిపిఓలకు జీతాలు రావడంలేదని జిపిఓల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.సత్యనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మణ్, గౌరవ అధ్య క్షులు రాజు, సలహాదారు సంతోష్‌కుమార్ దేశ్‌పాండే, ఉపాధ్యక్షులు బైండ్ల రామేశ్‌లు ఒకప్రకటనలో విచారం వ్యక్తంచేశారు. జిల్లాలో 270మంది జిపిఓలు ఉన్నారని, జిపిఓలకు తమమండలాల్లో కాకుండా ఇతర నియోజక వర్గాల్లో విధులు నిర్వహించేలా బాధ్యతలు అప్పగించడంతో 50నుంచి 90 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయాల్సివస్తోందని విచారం వ్యక్తంచేశారు. దూరంగా నిత్యం ప్రయాణం చేయాల్సిరావడంతో ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా అవస్థలకు గురికావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. అతిపెద్ద పండగలు బతుకమ్మ, దసరా, దీపావళి జరుపుకున్నా, తమకు మాత్రం వేతనాలు అందించలేదని, వేతనాలు అందించకుంటే తమ జీవనం సాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం అన్నిరకాల జివోలు జారీ చేసి 2నెలలు గడుస్తున్నా, వేతనాలుమాత్రం అందుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి జిపిఓలకు వెంటనే వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ యాత్రను విజయవంతం చేయండి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త:**
ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జాడు చలావ్ యాత్రను విజయవంతం చేయాలని ఆమ్ అద్మీ పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమారాణి కోరారు. శుక్రవారం సంగారెడ్డిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ 'జాడు చలావ్ యాత్రను' చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. జాడు చలావ్ యాత్ర: రేపటి నుండి సంగారెడ్డి సాయిబాబా మందిరం నుండి యాత్ర ప్రారంభమై హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వరకు సాగుతుందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ గుర్తు అయిన చీపురు (జాడు) స్ఫూర్తితో అవినీతిని, అసమర్థ పాలనను తరిమికొట్టే లక్ష్యంతో ఈ యాత్ర నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. వాటి అభిమానులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు పద్మ, భాష, కృష్ణ, శిరీష, శోభా, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు 25లోగా దరఖాస్తు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 14, ప్రభాతవార్త:**
బి.సి. ఉపకారవేతనాలకు దరఖాస్తులను ఈనెల 25 లోపు అందజేయాలని జిల్లా వేనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, ఆకారపు జగదీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జెడ్పీహెచ్‌ఎస్, ఏయిడేడ్, మున్సిపల్ పాఠశాలల్లో 9,10వ తగతులు చదువుచున్న బీసి, ఈబిసి విద్యార్థులు ఇందుకు అర్హులని, 2025 26 విద్యాసంవత్సరానికి ప్రతి విద్యార్థికి రూ.4 వేల చొప్పున ప్రీ మేట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు చేయబడుతుందని ఆయన తేలిపారు. ఆన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేసిన హార్డ్ కాపీలు, ధృవీకరణ పత్రాలను జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయములో అందజేయాలని సూచించినారు.

## మైసూర్ శిక్షణలో పాల్గొన్న ఖేడ్ ఉపాధ్యాయుడు

**నారాయణఖేడ్, నవంబర్ 14 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విద్యా విధానం2020 లో భాగంగా జాతీయ విద్య పరిశోధన మరియు శిక్షణ మండలి ( ఎన్.సి.ఈ.ఆర్.టి ) న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఆర్. ఐ.ఈ మైసూర్ నందు నిర్వహించిన కార్యశాలలో తెలంగాణ రాష్ట్రం నుండి గణితశాస్త్ర కీ రిసోర్స్ పర్సన్ గా నిజాంపేట మండలం ర్యాలమడుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వినయ్ కుమార్ పాల్గొన్నారు. తాను ఎన్.సి. ఈ.ఆర్.టి రూపొందించిన నూతన పాఠ్యపుస్తకాల నిర్మాణ క్రమంపై శిక్షణ పొంది గణిత బోధనలో నూతన పోకడలపై నివేదిక రూపొందించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ నూతన పాఠ్యపుస్తకాలు విద్యార్థుల స్థాయికి అనుగుణంగా, నైపుణ్యాన్ని వెలికి తీసేలా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్‌ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగసుజాతారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.